క్లుప్తంగా

అవార్డు గ్రహీతకు సన్మానం


నారాయణ స్వామిని సన్మానిస్తున్న దృశ్యం

వాల్మీకిపురం : స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ అధ్యాపకులు డాక్టర్ ఎల్ నారాయణస్వామి కామర్స్ విభాగంలో అత్యధిక పరిశోధన పత్రాలు సమర్పించి రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. మంగళవారం స్థానిక కళాశాలలో ప్రిన్సిపల్ క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో అవార్డు గ్రహీత నారాయణ స్వామిని దుశ్శాలువాతో సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పెద్దప్ప రాజు, అధ్యాపకులు నజీముద్దీన్, హతావుల్లా, సుదర్శన్, జ్యోతి, విజయలక్ష్మి, రేణుక, సుబ్రహ్మణ్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

పదిలో సత్తా చాటాలి

మదనపల్లె సిటీ : పదో తరగతి పబ్లిక్ పరీక్షలల్లో సత్తా చాటాలని జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం సుబ్బారెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన సంగ్రహాణాత్మక పరీక్షలలో పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరిచి టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు జగనన్నకు చెబుదాం

కురబలకోట : వివిధ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కురబలకోట మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డివిజినల్ అభివృద్ధి అధికారి వి.లక్ష్మీపతి తెలిపారు. భూ సమస్యలు, రెవెన్యూ, ఇతర సామాజిక, వ్యక్తిగత సమస్యలపై దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్జీలపై సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

లీజుకు ఆర్టీసీ ఖాళీ స్థలం

మదనపల్లె సిటీ : మదనపల్లె ఆర్టీసీ వన్ డిపో పరిధిలోని ములకలచెరువు బస్టాండులోని ఖాళీ స్థలం దీర్ఘకాలిక వ్యాపారం చేసుకొనుటకు లీజుకు ఇవ్వనున్నట్లు వన్ డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి తెలిపారు. ఔత్సాహిక వ్యాపారవేత్తలు ఈనెల 26లోపు ఆన్‌లైన్‌లో టెండరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 15 ఏళ్ల పాటు లీజుకు ఇస్తామన్నారు. 27న కడప ఆర్టీసీ ఈడీ కార్యాలయంలో టెండర్లు ఖరారు చేస్తామని వివరించారు.

నల్లబెల్లం, సారా నిర్వీర్యం

పీలేరు రూరల్ : పీలేరు సెబ్ స్టేషన్ పరిధిలో పట్టుబడ్డ నల్లబెల్లం, సారా నిర్వీర్యం చేశారు. మంగళవారం సెబ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ వి. శ్రీనివాసులు సమక్షంలో పీలేరు సెబ్ స్టేషన్ పరిధిలో పట్టుబడ్డ 350 కేజీల నల్లబెల్లం, 30 లీటర్ల సారా నిర్వీర్యం చేశారు. కార్యక్రమంలో రాయచోటి సెబ్ ఏఈఎస్ రవి, ఎస్‌హెచ్‌ఓ ట్రైనింగ్ ఏఈఎస్ వి.వినోద్‌కుమార్ నాయక్, సీఐ వై.గురుప్రసాద్, ఎస్ఐ లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల పనితీరుపై డెమో

వాల్మీకిపురం : మండలంలో ఉన్న 24 పోలింగ్ కేంద్రాల్లో మంగళవారం అధికారులు ఈవీఎంల వాడకంపై గ్రామస్తులకు డెమో కార్యక్రమాన్ని నిర్వహించారు. సెక్టోరియల్ ఆఫీసర్ పురుషోత్తం ఎలక్ట్రానిక్ యంత్రంపై ఓటు వేసే విధానంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలు అనుమానాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఏడీఏ వాణిశ్రీ, తహసీల్దార్ ఫిరోజ్‌ఖాన్, వీఆర్‌ఓ సుధాకర్, పంచాయతీ సెక్రటరీ సుమియా, ప్రజలు పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రం : మండలంలోని రంగసముద్రం, మడుమూరు గ్రామాల్లో మంగళవారం సెక్టోరల్ అధికారి హరి ఈవీఎంల పనితీరుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు వేసే విధానం, ఓటు వేసినట్లు నిర్ధారణ తెలుసుకునే విధానాన్ని మాక్ ఓటింగ్ ద్వారా ఓటర్లకు క్షుణంగా వివరించారు.

ఎన్‌సీసీ విద్యార్థులు ఆదర్శం కావాలి

చిట్వేలి : ఎన్‌సీసీ విద్యార్థులు అందరికీ ఆదర్శం కావాలని ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎన్‌సీసీ ట్రూప్ అధికారి పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా 30 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ కడప నుంచి వచ్చిన హవాల్దార్లు సమయ్‌సింగ్, సందీప్‌లు డ్రిల్, 22 రైఫిల్, 7.66 రైఫిల్, మ్యాప్ రీడింగ్‌పై శిక్షణ ఇచ్చారు. 2024 జనవరిలో జరగబోయే ఎన్‌సీసీ ఏ సర్టిఫికెట్ పరీక్షపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఎన్‌సీసీ ట్రూప్ అధికారి పసుపుల రాజశేఖర్ తెలియజేశారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

ఓబులవారిపల్లె : ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందవచ్చని ఏపీఎం ఆర్ముగం పేర్కొన్నారు. మంగళవారం బాలిరెడ్డిపల్లె గ్రామంలో మహిళా రైతు రత్నమ్మ ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న పంట పొలాలను మండల మహిళా సమాఖ్య బృందం పరిశీలించారు. కార్యక్రమంలో రైతులు, ఉపాధి సిబ్బంది ఉన్నారు.

సిఫార్సు లేకుండా అర్హులకు పథకాలు

- సీఎం వైఎస్ జగన్‌ను ఆశీర్వదించండి
- పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే సి.రామచంద్రారెడ్డి తదితరులు

గుర్రంకొండ : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో ఒకటవ సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించారు. అర్హులైన తమకు జగనన్న ఇళ్లు మంజూరు చేయాలని పలువురు మహిళలు ఎమ్మెల్యేను కోరారు. ఇప్పటికే కొంతమంది అర్హుల జాబితా ఆన్‌లైన్ వచ్చిందని తొందరలోనే ఇళ్లపట్టాలు పంపిణీ చేస్తామని తెలియజేశారు. పట్టాదారు పాసు పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకున్నా ఇంతవరకు ఇవ్వలేదని రమణ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. మ్యూటేషన్ ఆన్‌లైన్ చేశామని తొందరలోనే పాసుపుస్తకం వస్తుందని వీఆర్‌ఓ అన్వర్ సమాధానమిచ్చారు. అమ్మ ఒడి పథకం, పింఛన్లు మంజూరు కాలేదంటూ మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే డిజిటల్ అసిస్టెంట్ పవన్‌ను పిలిపించి వివరణ అడిగారు. ఆన్‌లైన్‌లో కొంతమందికి కార్లు ఉన్నట్లు చూపిస్తోందని ఆ సమస్య పరిష్కారం కాగానే పింఛన్లు మంజూరు అవుతాయని సమాధానమిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు ఇస్తామన్నారు. ఇచ్చిన హామీలకంటే ఎక్కువే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేశారన్నారు. టీడీపీ హయంలో నాయకులు, జన్మభూమి కమిటీల సిఫార్సు మేరకే ప్రభుత్వ పథకాలు వచ్చేవన్నారు. ప్రస్తుతం ఏ ఒక్క నాయకుడి సిఫార్సు లేకుండా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు మంజూరు అవుతున్నాయన్నారు. ప్రజలు జగనన్నను మరోసారి ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సద్రీన్ ముక్తియార్, ఎంపీపీ సీతమ్మ, మండల ఆర్బీకే చైర్మన్ జయచంద్రారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు నక్కా చంద్రశేఖర్, మండల సచివాలయల కన్వీనర్ నాగేంద్ర, వైస్ ఎంపీపీ కరుణాకర్, మండల ప్రత్యేక ఆహ్వానితులు కందుల గుణశేఖర్, అప్పల్ల, ఎల్వీరమణ, మాజీ ఎంపీపీ జమీర్, సర్పంచ్‌లు రౌనఖ్‌భాషా, యల్లారెడ్డి, ఎంపీటీసీలు రాజగోపాల్, సరస్వతి, ఖాదిర్, నాయకులు నక్కామధు, ప్రకాష్‌రెడ్డి, గయాజ్ అహ్మద్, శేఖర, జ్యోతిరెడ్డి, సూరిలు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

పెద్దమండ్యం : ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి తెలిపారు. మండలంలోని రామానాయక్ తండా పంచాయతీలో మంగళవారం ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామానాయక్ తండా, బండకిందతండాలలో పర్యటించిన ఎమ్మెల్యేకి ప్రజలు, ప్రజాప్రతినిధులు, గిరిజన మహిళలు ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. పథకాల లబ్ధి గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రతి గ్రామానికి తారురోడ్డు, తాగునీటి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించినట్లు చెప్పారు. జరగబోయే ఎన్నికలలో పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పీరమ్మ, ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక, ఎంపీడీవో శ్రీధర్‌రావు, డెప్యూటీ తహసీల్దార్ రవినాయక్, ఎండీసీ అధ్యక్షుడు గుర్రం రమేష్, మాజీ ఎంపీపీ పి.ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్‌లు శిరీష, మొలక బయ్యారెడ్డి, సోదనపల్లె బాషా, జింకా విశ్వనాథ, కంటి విశ్వనాథరెడ్డి, మండల కన్వీనర్ చాంద్‌బాషా, జేఎస్‌పీ కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కోసూరి రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

మైనార్టీల సామాజికాభివృద్ధే సీఎం ధ్యేయం


గ్రంథాలయాన్ని, తనిఖీ చేస్తున్న అబ్దుల్ కలీమ్

వాల్మీకిపురం : మైనార్టీల సామాజికాభివృద్ధే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ధ్యేయమని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక ఉర్దూ అకాడమీ గ్రంథాలయం, కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరుగుతున్న కృషి గతంలో ఎప్పుడు జరగలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో చంద్రబాబు నాయుడు మైనార్టీలను వంచనకు గురి చేయగా, ప్రస్తుత జగనన్న పాలనలో మైనార్టీలకు భరోసా కల్పించేలాగా ఉందన్నారు. మండలంలో మైనార్టీలకు రూ.22.15 కోట్ల మేరకు లబ్ధి చేకూరిందన్నారు. నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్‌ను రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్‌గా, పలువురిని గ్రామ, మండల స్థాయి ప్రజాప్రతినిధులుగా ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు సముచిత గౌరవాన్ని కల్పించారని పేర్కొన్నారు.

నేడు అనంతపురంలో సంగీత విభావరి

రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో అనంతపురంలో బుధవారం సాయంత్రం మెహఫిలే గజల్ సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అబ్దుల్ కలీమ్ తెలిపారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ హరియల్ నదీమ్ అహ్మద్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రసిద్ధ ఖవ్వాలి గాయకులు నాగపూర్‌కు చెందిన ఫైజల్ అలీ ఖాద్రి, హయాత్, మజహర్ నిజామీ పాల్గొంటున్నట్లు వివరించారు.

పటిష్ట ఓటర్ల జాబితా రూపకల్పనకు చర్యలు

ఆర్డీఓ ఎం.ఎస్.మురళీ


సబ్ కలెక్టరేట్‌లో రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశమైన ఆర్డీఓ ఎం.ఎస్.మురళీ

మదనపల్లె : పటిష్ట ఓటర్ల జాబితా రూపకల్పనకు చర్యలు చేపట్టామని మదనపల్లె నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్డీఓ ఎం.ఎస్.మురళీ తెలిపారు. మంగళవారం స్థానిక సబ్‌కలెక్టరేట్‌లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆర్డీఓ మాట్లాడారు. ఓటర్ల దరఖాస్తుల స్వీకరణ, మార్పులు, చేర్పులు వంటి ప్రక్రియకు సంబంధించి ఈనెల 9వతేదీతో గడువు ముగిసిన నేపథ్యంలో ఆయా దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన చేసి పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా యువ ఓటర్ల నమోదులో ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ఆన్‌లైన్‌లో యువకులు పెద్దసంఖ్యలో ఓటరు నమోదు చేసుకుంటుండం విశేషమన్నారు. నియోజకవర్గంలోని 259 పోలింగ్ కేంద్రాల్లో మౌలికవసతుల కల్పనకు చర్యలు చేపట్టామని, ప్రతి కేంద్రానికి నెంబర్లు వేయాలని, అక్కడే బీఎల్వో పేరు, మొబైల్ నెంబర్ తప్పనిసరిగా రాయాలని ఆదేశించారు. డిసెంబర్ 3వతేదీ వరకు ఓటర్ల నమోదు, అభ్యంతరాలు పరిశీలించి 3,165 ఓట్ల తొలగింపుకు సంబంధిత చిరునామాలోని వారికి నోటీసులు ఇచ్చామన్నారు. వారి నుంచి అభ్యంతరాలు లేకుంటే సరైన పత్రాలు చూపించి ఓట్లను తొలగిస్తామన్నారు. జనవరి 5 వరకు సప్లిమెంటరీ కింద ఓటర్ల సర్వే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఐదో తేదీన తుదిఓటర్ల జాబితా వస్తుందన్నారు. మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల, తహసీల్దార్ మంజుల, దైవరాజన్, ఎలక్షన్ డీటీ అస్లాం, వైఎస్సార్ సీపీ జింకా వెంకటా చలపతి, జనసేన జంగాలశివరాం, టీడీపీ సుధాకర్, ఆప్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ

మదనపల్లె: కర్ణాటకలోని దేవనహళ్లి అనంత విద్యానికేతన్ ఇండోర్ స్టేడియంలో జరిగిన సౌత్ ఇండియన్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్-2023 కరాటే పోటీల్లో మదనపల్లెకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పట్టణంలోని లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన కరాటే విద్యార్థులు కటా, కుమితే విభాగాల్లో అండర్ 6,8,10,12,14,16 సంవత్సరాల కేటగిరిలో పునీత్‌కుమార్, మోహిత్‌కుమార్, జహీర్, అర్బాజ్, జహీర్, హారిక, జశ్విత, మినహిల్ బంగారు పతకాలు సాధించారు. మిథున్, ధనుష్ రజత పతకాలు, శంకర్, నిహాల్‌సాయి, గౌరీశంకర్, ఓవేశ్ కాంస్య పతకాలు సాధించి ప్రతిభ చాటారు. కార్యక్రమంలో మాస్టర్ మురళీ, కరాటేమాస్టర్లు పాల్గొన్నారు.


కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ చూపిన మదనపల్లె విద్యార్థులు

బాల్య వివాహాల నియంత్రణకు కృషి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో

పెద్దమండ్యం : బాల్య వివాహాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తంబళ్లపల్లె ఐసీడీఎస్ సీడీపీవో నాగవేణి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం బాలకార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నిర్మూలనపై మండలస్థాయి అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. సీడీపీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని కోరారు. అలాగే 14 సంవత్సరాలలోపు పిల్లలు బడిలో ఉండాలన్నారు. బడిఈడు పిల్లల చేత పనులు చేయించడం చట్టరీత్యా నేరమన్నారు. బాల్య వివాహాలపై అమ్మాయిల తల్లిదండ్రులకు చట్టం గురించే కాకుండా, బాల్య వివాహం జరిగితే అమ్మాయి ఎదుర్కొనే సమస్యల గురించి వివరించాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ గౌరీశంకర్, ఎంఈవో 2 రామకృష్ణ, మోడల్‌పాఠశాల ప్రిన్సిపాల్ రామాంజులునాయక్, ఏపీవో మురళి, పోర్డు సంస్థ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ప్రమీల, మండల కో ఆర్డినేటర్ అవుల నరసింహులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ, పోర్డు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

102 వాహనం గర్భిణులకు వరం


102లో ప్రభుత్వ ఆసుపత్రికి గర్భిణిని తీసుకువచ్చిన తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సిబ్బంది

కలకడ : 102 వాహనంలో తల్లీబిడ్డల తరలింపు, గర్భిణులకు సేవలు చేయడంతో గ్రామీణ ప్రాంతాల వారికి గొప్ప వరంగా నిలుస్తున్నాయని డాక్టర్ జవహర్‌బాబు అన్నారు. మంగళవారం మండలంలోని కదిరాయచెరువు సచివాలయం పరిధిలోని బొంతలవారిపల్లెకు చెందిన రెడ్డెప్ప భార్య హిందుకు పురిటినొప్పు లు వచ్చాయి. 102లో ఎర్రకోటపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు చికిత్సలు అందించి హిమోగ్లోబిన్ తక్కువగా ఉందని గుర్తించి ఐరన్‌సుక్రోజ్ ఇంజక్షన్ ఇచ్చి రక్తం పెరిగే విధంగా స్టాఫ్ నర్స్ భారతమ్మ ద్వారా చికిత్సలు చేయించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే సుఖప్రసవం సాధ్యమని తెలిపారు. క్రమం తప్పకుండా రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భిణులు, గ్రామీణుల వైద్యం కోసం 104, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వంటివి గర్భిణులు, తల్లికోసం ప్రభుత్వం కేవలం ఆరోగ్యశాఖకు సంబంధించి ప్రత్యేకంగా కేటాయించిందని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైతు సంఘానికి ఇండిగ్యాప్ సర్టిఫికెట్

పీలేరు : అన్నమయ్య రైతు సంఘానికి ఇండిగ్యాప్ సర్టిఫికెట్ లభించింది. పీలేరు మండలం తలపుల అన్నమయ్య ఎఫ్‌పీకి చెందిన 43 మంది రైతులు వేరుశనగ పంటలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి సాధించారు. విజయవాడమంత్రి గోవర్ధన్‌రెడ్డి, వ్యవసాయ శాఖ కమిషనర్ హరికిరణ్ చేతుల మీదుగా ఏఓ రమాదేవి, రైతు సంఘం సీఈఓ గిరి సర్టిఫికెట్ అందుకున్నారు.

అధ్యాపకులకు ప్రోత్సాహకం

మదనపల్లె సిటీ: ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ అధ్యాపకులు పలు ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నందుకు గ్రామ జ్యోతి సొసైటీ అధ్యక్షురాలు సుభద్ర ప్రోత్సాహక పత్రాలను అందజేశారు. మంగళవారం కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రిన్సిపాల్ క్రిష్ణవేణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నిబద్ధతతో పనిచేయాలి

తంబళ్లపల్లె : ఓటర్ల జాబితా రూపొందించే ప్రక్రియలో బీఎల్‌వోలు విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని ఎన్నికల నిర్వహణ అధికారి రాఘవేంద్ర తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో బీఎల్‌వోలతో సమీక్ష సమావేశం జరిగింది. పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు, జాబితాకు సేకరించిన క్లైమ్‌లు, పెండింగ్ క్లైమ్ తదితర అంశాలపై ఆరా తీశారు.

అమరవీరుల సంస్మరణ ర్యాలీ

బి.కొత్తకోట : దేశం కోసం అమరులైన అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్రలహరి, రాంప్రసాద్ బిస్మిల్, రోషన్ సింగ్‌ను స్మరించుకుంటూ మంగళవారం బి.కొత్తకోటలో ఆల్ ఎహసాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పురస్కరించుకుని ర్యాలీ, సభ నిర్వహించారు. అమరుల చిత్రపటాల బ్యానర్ ప్రదర్శించారు.

అంగన్‌వాడీ ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

మదనపల్లె : మదనపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని మదనపల్లె అర్బన్, మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకురాలు ఖాళీలకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు 21 నుంచి 35 ఏళ్లలోపు కలిగి, వివాహమై.. స్థానికులై ఉండాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఖాళీలకు సంబంధించి జ్యుడీషియల్ కాలనీ(ఓసీ), వేంపల్లె(బీసీ-బీ), వలసపల్లె(ఈడబ్ల్యూఎస్), ఊలపాడు(ఎస్సీ)లకు కేటాయించారని పేర్కొన్నారు. అంగన్‌వాడీ సహాయకురాల ఖాళీలకు సంబంధించి జుడీషియల్ కాలనీ(ఎస్టీ), గొల్లపల్లె రింగ్‌రోడ్డు(ఓసీ), రెడ్డివారిపల్లె(బీసీ-డి), రంగారెడ్డికాలనీ(ఓసీ), చౌకిళ్లవారిపల్లె(బీసీ-ఈ)లకు కేటాయించారన్నారు. అభ్యర్థులు పూర్తిచేసిన దరఖాస్తులను మదనపల్లె ఐసీడీయస్ కార్యాలయంలోఈనెల 23వతేదీ సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలన్నారు.

కలకడలో..

కలకడ : మండలంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు అర్హత, ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేయాలని పీలేరు సీడీపీఓ రాజమ్మ తెలిపారు. ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఖాళీల జాబితా ఆధారంగా మండలంలోని కలకడ-2మెయిన్-జనరల్‌మహిళ, దిగువబట్టావారిపల్లె - మెయిన్ - జనరల్ మహిళ, ఇ.బి.కాలనీ - జనరల్ మహిళ, ఎర్రకోటపల్లె పంచాయతీ సిగనొడ్డుపల్లె - బిసి - బి మహిళ, ఝరిగడ్డ కొత్తపల్లె - మెయిన్ జనరల్ మహిళకు కేటాయించినట్లు తెలిపారు. రిజర్వేషన్ ప్రకారం 23వతేదీ సాయంత్రం 5 గంటలలోపు పీలేరు ప్రాజెక్ట్ కార్యాలయంలో అభ్యర్థులు దరఖాస్తులు అందజేయాలని కోరారు.

వాల్మీకిపురంలో..

వాల్మీకిపురం : అంగన్‌వాడీ ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ భారతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాల్మీకిపురం ప్రాజెక్టు పరిధిలోని కలికిరి, వాల్మీకిపురం, గుర్రంకొండ మండలాల్లో ఖాళీ ఉన్న పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కలికిరి మండలంలో మిని అంగన్‌వాడీ వర్కర్ 1, అంగన్‌వాడీ హెల్పర్లు 2, వాల్మీకిపురం మండలంలో మెయిన్ అంగన్‌వాడీ వర్కర్ 1, మిని అంగన్‌వాడీ వర్కర్ 1, అంగన్‌వాడీ హెల్పర్లు 6, గుర్రంకొండ మండలంలో అంగన్‌వాడీ హెల్పర్లు 2 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ నెల 19 నుంచి 23వ తేదీ సాయంత్రం 5గంటలలోపు దరఖాస్తులు స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

పీలేరు : ఐసీడీఎస్ పీలేరు ప్రాజెక్టు పరిధిలో ఖాళీలున్న అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నట్లు సీడీపీఓ రాజమ్మ తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కలకడ, పీలేరు, కేవీపల్లె మండలాల్లో మొత్తం మూడు మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు 3, మినీ అంగన్‌వాడీ కేంద్రాలు 5, హెల్పర్ పోస్టులు 4 ఖాళీలున్నట్లు తెలిపారు.

అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా పోస్టులకు ఆహ్వానం

పెద్దతిప్పసముద్రం : బి.కొత్తకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పెద్దతిప్పసముద్రం మండలంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీవో కే భాగ్యమ్మ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని పీటీఎం మెయిన్ (ఓసీ), బూర్లపల్లి (ఓసీ), నవాబుకోట(బీసీ-ఏ) కార్యకర్తల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆయా పోస్టులు పీటీఎం-2 (ఓసీ), బూర్లపల్లి -2 (బీసీ-బీ), గుగ్గిళ్లపల్లి (ఓసీ), బెట్టకొంట(ఓసీ), బూర్లపల్లి(ఓసీ) ఖాళీగా ఉన్నాయన్నారు. బి.కొత్తకోట మండలంలోని బలకవారిపల్లి (ఓసీ), గుడిపల్లి (ఓసీ) అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వీటి భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదలైందన్నారు. దరఖాస్తుదారులు 10వ తరగతి ఉత్తీర్ణులై, 21-35 ఏళ్లలోపు ఉండి స్థానికంగా అభ్యర్థులు ఉండాలన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

డీఈఓ శ్రీరామ పురుషోత్తం


మదనపల్లె : సైన్స్‌మేళాను తిలకిస్తున్న డీఈఓ


కేవీపల్లె: ప్రాజెక్ట్ గురించి వివరిస్తున్న విద్యార్థిని


కలకడ : ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు


గుర్రంకొండ మండలంలో..


పీలేరు : ప్రాజెక్టులు పరిశీలిస్తున్న ఎంఈఓ రెడ్డిబాషా


బి.కొత్తకోట : ప్రదర్శనలు తిలకిస్తున్న ప్రజాప్రతినిధులు

మదనపల్లె సిటీ : విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి సైన్స్ మేళాను ఆయన సందర్శించి మాట్లాడారు. విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి సైన్సు పట్ల అవగాహన పెంపొందించాలన్నారు. సైన్స్‌తోనే మానవ మనుగడ సాధ్యమని తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందించారు. ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్, హెచ్ఎం సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుర్రంకొండ : సైన్స్ మేళా ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చని జెడ్పీటీసీ సద్రీన్ ముక్తియార్, ఎంపీపీ సీతమ్మలు అన్నారు. మంగళవారం మండలంలోని మర్రిపాడు తెలుగు జెడ్పీ హైస్కూల్లో సైన్స్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోన్ని అన్ని జెడ్పీ హైస్కూళ్లకు చెందిన ఆరవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులు తాము రూపొందించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. కార్యక్రమంలో మండల సచివాలయల కన్వీనర్ నాగేంద్ర, ఎంఈఓ సుబ్రమణ్యం, హెడ్ మాస్టర్ అరుణ, సర్పంచ్ విశ్వనాథ్, ఎంపీటీసీ యాకూబ్, హౌస్‌ఫెడ్ కార్యదర్శి గయాజ్ అహ్మద్, ఉపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రమణారెడ్డిలు పాల్గొన్నారు.

కేవీపల్లెలో..

కేవీపల్లె : మండల స్థాయిలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ విజయవంతమైనట్లు ఎంఈఓ రెడ్డిబాషా అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు హాజరై తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. వాటిని ఎంఈఓ పరిశీలించారు. జిల్లా స్థాయికి వ్యక్తిగత విభాగంలో సీకేఆర్ పల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ఎంపికైనట్లు తెలిపారు. అలాగే ఉపాధ్యాయ విభాగంలో జి.కొత్తపల్లె పాఠశాలకు చెందిన బి. ఆదినారాయణ గ్రూపు విభాగంలో విద్యార్థులు మిథున్‌కుమార్, సురాజ్ అలీ ఎంపికైనట్లు వివరించారు.

విద్యార్థులు భావి శాస్త్రవేత్తలు

పీలేరు రూరల్ : విద్యార్థులు భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఈఓలు లోకేశ్వర్‌రెడ్డి, పద్మావతి అన్నారు. మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా 15 ఉన్నత పాఠశాలలు, 4 రెసిడెన్సియల్ నుంచి మూడు విభాగాల్లో ప్రదర్శనలు నిర్వహించారు. ప్రతిభ చూపిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. వ్యక్తిగత స్థాయిలో పీలేరు ఎంజేపీ రెసిడెన్షియల్ పాఠశాల, గ్రూపు విభాగంలో పీలేరు ఎంజేపీ రెసిడెన్షియల్ పాఠశాల, ఉపాధ్యాయ విభాగంలో జెడ్పీ మెయిన్ పాఠశాల ఉపాధ్యాయులు ఓబయ్య ఎంపికైనట్లు తెలిపారు. నోడల్ అధికారి నటరాజన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని వెలికితీయడంలో..

కలకడ : విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఈఓ రామచంద్రారెడ్డి, నోడల్ ప్రధానోపాధ్యాయులు చెంగల్‌రాయుడులు అన్నారు. మంగళవారం మండలంలోని కె.బాటవారిపల్లె ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి సైన్స్ ఫెయిర్ విద్యార్థులు తయారు చేసి చూపించిన ప్రాజెక్టులకు సంబంధించి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఈ సైన్స్ ఫెయిర్ ఉపయోగపడుతుందని తెలిపారు. శాస్త్రవేత్తలుగా ఎదిగి ఉత్తమ సమాజ నిర్మాణంలో పాలుపంచుకోవాలన్నారు. కోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు మొదటి మూడు బహుమతులు, కె.బాటవారిపల్లె, పాపిరెడ్డిగారిపల్లె ఉన్నత పాఠశాలలకు కన్సలేషన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కలకడ క్లస్టర్ ప్రధానోపాధ్యాయురాలు సరస్వతిరెడ్డి, ఉపాధ్యాయులు వై.వి.రమణ, సి.వి. రమణ,పివిరమణ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగాలతో మేధాశక్తి..

బి.కొత్తకోట : విద్యార్థుల భవిష్యత్తుకు విజ్ఞాన ప్రయోగాలు పునాదిగా నిలుస్తాయని ఎంపీపీ లక్ష్మి నరసమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని బడికాయలపల్లె జెడ్పీ హైస్కూల్‌లో మండలస్థాయి విజ్ఞాన ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనను జెడ్పీటీసీ రామచంద్రతో కలిసి ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలు వారి మేధాశక్తికి తెలియజేస్తాయన్నారు. అనంతరం విద్యార్థుల 40 ప్రదర్శనలకు సంబంధించిన వివరాలను ఎంఈవోలు రెడ్డిశేఖర, భీమేశ్వరాచారి, హెచ్ఎం మోహన్‌నాయుడులు వివరించారు. ఉపాధ్యాయులు బి.ఖాదర్‌బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

నిమ్మనపల్లెలో..

నిమ్మనపల్లె : విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించేందుకే సైన్స్‌ఫేర్‌లు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓలు పద్మావతి, నారాయణ తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మండలస్థాయి సైన్స్‌ఫేర్ పోటీలను నిర్వహించారు. మండలంలోని పలుపాఠశాలల నుంచి విద్యార్థులు తమ నమూనాలను పోటీల్లో ప్రదర్శించారు. ఈ పోటీల్లో రెడ్డివారిపల్లె మోడల్‌స్కూల్‌కు చెందిన జే.వికాస్‌రెడ్డి నమూనా మొదటిస్థానంలో నిలవగా, నిమ్మనపల్లె జెడ్పీహైస్కూల్ విద్యార్థిని ఎం.కీర్తన నమూనా రెండోస్థానం దక్కించుకుంది. ఏపీ మోడల్‌స్కూల్ విద్యార్థిని వి.హారికారెడ్డి, ఎస్.రాధికల నమూనాలు తృతీయస్థానంలో నిలిచాయి. ఈ విద్యార్థులు జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.